
వెల్గటూర్: మారేడుపల్లిలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పులకు స్వాగతం పలుకుతున్న మహిళలు


యైటింక్లయిన్‌కాలనీ: ప్రచార ర్యాలీలో రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే చందర్


హుజూరాబాద్: ప్రచార రథాలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి


చొప్పదండి: ఆర్నకొండలో ఓటు అభ్యర్థిస్తున్న చొప్పదండి అభ్యర్థి సుంకె


చొప్పదండి: ఆర్నకొండ ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు

# జోరుగా ప్రచారం

- ఇంటింటికీ తిరుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- ఆశీర్వదించి.. గెలిపించాలని విజ్ఞప్తి
- పలు చోట్ల పాల్గొంటున్న కుటుంబ సభ్యులు
- గ్రామాలు, వార్డుల్లో హోరెత్తిస్తున్న పార్టీ శ్రేణులు

పెద్దపల్లి/ జూలపల్లి/ కాల్వశ్రీరాంపూర్/యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 18: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఖరారు కావడంతో పాటు బీ ఫాంలు తీసుకోవడంతో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ తమను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వారికి మద్దతుగా ఆయా మండలాల్లోని గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో పార్టీ శ్రేణులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల కోసం వారి కుటుంబ సభ్యులు వాడవాడనా తిరుగుతూ బొట్టు పెట్టి, చేతిలో చెయ్యేసి ఓటు వేసి దీవించాలని కోరుతున్నారు. కాగా, బుధవారం మంత్రి, ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి, ఉండేడ, ముంజంపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వదయాత్ర చేశారు. మహిళలు బొట్టుపెట్టి మంగళ హారతులు, బతుకమ్మలతో స్వాగతం పలుకగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చొప్పదండి మండలంలోని ఆర్నకొండ, రాగంపేట గ్రామాల్లో ఎమ్మెల్యే, అభ్యర్థి సుంకె రవిశంకర్ ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. హుజూరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్‌కుమార్‌ను రెండో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి రాధిక, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత జగిత్యాల పట్టణంలోని 34వ వార్డులో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే, అభ్యర్థి కోరుకంటి చందర్ బస్తీ నిద్రలో భాగంగా యైటింక్లయిన్‌కాలనీ అయ్యప్పస్వామి ఆలయంలో నిద్ర చేసి బుధవారం తెల్లవారుజామునే వకీలుపల్లి గని, ఓసీపీ-3 ప్రాజెక్టులోని అమ్మవారి దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి, ప్రచార ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పెద్దపల్లిలోని 26వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపురం, ఇద్లాపూర్ గ్రామాల్లో మనోహర్‌రెడ్డి తనయుడు ప్రశాంత్‌రెడ్డి ప్రచారం చేశారు. జూలపల్లి మండలకేంద్రంలో మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవితో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. వీరితో పాటు వేములవాడ, సిరిసిల్ల, కోరుట్ల, మానకొండూర్ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు.


వేములవాడ: 3వ వార్డులో మహిళలను ఓట్లు అడుగుతున్న కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్


మేడిపల్లి: దేశాయిపేటలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు


జగిత్యాల టవర్ సర్కిల్: 34వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ భార్య రాధిక, జడ్పీ చైర్‌పర్సన్ వసంత


రుద్రంగి: చల్మెడ లక్ష్మీ నర్సింహారావుకు మద్దతుగా గ్రామస్తులను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు


పెద్దపల్లి: వృద్ధుడిని ఆప్యాయంగా పలుకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి